# Awareness programme on Warehouse Development Regulatory Authority (WDRA) & Negotiable Warehouse Receipt (NWR)

SAKVK, Gaddipally conducted one day awareness program for farmers, traders and dal mill owners on WDRA (Warehouse development regulatory authority) and NWR (Negotiable warehouse receipt) on 08/07/2022. In this programme NIPHM Assistant director Dr A Mariadoss attend as chief guest and spoke about what is WDRA and NWR and rodent management in Warehouses. KVK incharge programme co-ordinator Sri B Lava Kumar spoke about storing of food grains at government registered godowns rather than storing at private godowns and reason for losses happening at Warehouses. Dr.Arun, Regional Manger (AP & TS), NECL told about E-nam, NWR, how to get NWR and Marketing of produce in National Markets using NWR. Kiran Kumar, Sudha bank manager Huzurnagar branch spoke about the issuing of loans to farmers using NWR.  D Adarsh SMS Plant Protection explained about various pests and diseases infesting stored procedure and its management practices. Dr Sundar, SRF explained about management of rats at warehouses. Later all farmers were taken to WDRA registered godowns at Nereducherla, Suryapet District and shown scientific management of godowns. In this programme KVK Scientists D Naresh, A Kiran, N Sugandhi, Dr T Madhuri and 50 farmers were participated.




శ్రీ అరబిందో గ్రామీణాభివృద్ధి సంస్థ
కృషి విజ్ఞాన కేంద్రం (ICAR) - గడ్డిపల్లి
స్వాగతం - సుస్వాగతం


SAIRD
WDRA
"One day awareness programme for Farme
ers and Dal Mill owners on WDRA &
RA & NWR లపై రైతులు, వ్యాపారులు మరియు
యజమానులకు ఒక రోజు అవగాహన కార్యక్ర
Organized by
National Institute of Pl
Management (NIPHM), Rajendra
In collaboration
Sri Aurobindo Krishi Vi
Gaddipally, Suryapet D
Date: 08-0

# Press Clippings



## గోదాముల్లో ధాన్యం నిల్వ యజమాన్యంపై రైతుల క్షేత్రసందర్శన

**నవతెలంగాణ-నేరేడుచర్ల**

కృషి విజ్ఞానకేంద్రం గడ్డిపల్లిలో శుక్రవారం జాతీయ మొక్కల ఆరోగ్య యాజమాన్య సంస్థ (NIPHM వారి ఆర్థిక సహకారంతో గోదాముల్లో ధాన్యం నిల్వ యాజమాన్యంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి తదినంతరం నేరెడుచర్లలోని తెలంగాణ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ గోదాములను ఆ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ మరియదాస్ సందర్శించారు. ధాన్యం నిల్వను ఆశించే చీడపీడలు ఆశించినప్పుడు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు,ఎలుకల నివారణ గురించి వివరించారు.అలాగే ప్రభుత్వ వేర్‌హౌసింగ్ గోదాముల్లో రైతులు తమ ధాన్యాన్ని నిల్వ చేయడం వలన కలిగే లాభాలను వివరించారు.ప్రభుత్వ వేర్‌హౌసింగ్ గోడౌన్స్‌లో రైతులు తమ ధాన్యాన్ని నిల్వ చేసినప్పుడు ఇచ్చే ఎన్‌డబ్ల్యూఆర్ (నెగోషియబుల్ వేర్‌హౌస్ రిసీప్ట్) యొక్క లాభాలను తెలియచేశారు.ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డి.ఆదర్శ్, డా.టి.మాధురి, ఎస్ఆర్ఎఫ్ సుందర్, 50 మంది రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
Sat, 09 July 2022
https://epaper.navatelang

శనివారం 09 జూలై 2022

## గోదాముల్లో ధాన్యం నిల్వ యాజమాన్యంపై రైతులకు డీలర్లకు అవగాహన కార్యక్రమం




**గరిడేపల్లి, జూలై 8 (జనం సాక్షి):** కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి లో శుక్రవారం వేర్ హౌజ్ డెవలప్మెంట్ రెగ్యులేటరీ అథారిటీ నెగోషియబుల్ వేర్ హౌస్ లపై రైతులు వ్యాపారులు పప్పు మిల్ యజమానులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా జాతీయ మొక్కల ఆరోగ్య యాజమాన్య సంస్థ నుండి అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఏ మరియాదాస్ ముఖ్య అతిథిగా పాల్గొని నెగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ అంటే ఏమిటి దాని ద్వారా రైతులు ఎలా లబ్ది పొందొచ్చు అనే విషయాలను తెలియచేశారు. పొలంలో ఎలుకల యాజమాన్యం గురించి క్లుప్తంగా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేవీకే ఇంఛార్జి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ బి లవకుమర్ మాట్లాడుతూ రైతులు ధాన్యం నిల్వలో తగు జాగ్రత్తలు తీసుకన్నట్లయితే ఆహార ధాన్యాలను కాపాడుకోవచ్చునని లేకుంటే 10 నుండి 30 శాతం దాన్యం చీడ పురుగులు ఎలుకల వల్ల నష్టం వాటిల్లుతుందని అన్నారు. ధాన్యం నిల్వ పై ప్రతి ఒక్కరూ సరైన అవగాహన కలిగి వుండాలని అన్నారు . అరుణ్ కుమార్ ఎన్ఈఆర్ఎల్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రీజనల్ మేనేజర్ ఎలక్ట్రానిక్ నేగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ తీసుకునే విధానాన్ని ఆ రిసిప్ట్ ద్వారా గోదాములో నిలువ చేసుకోవడమే కాకుండా నిలువచేసిన ధాన్యానికి లోన్ తీసుకునే అవకాశం రైతులకు ఉంటుందన్నారు. ఈ రిసిప్ట్ ద్వారా ఆన్లైన్ %జు-చీూవీ% లో కూడా రైతులు తమ ధాన్యాన్ని అమ్మకం చేసుకోవచ్చు అనే విషయాలను రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సుధ కోఆపరేటివ్ బ్యాంకు హుజూర్ నగర్ బ్రాంచ్ మేనేజర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ ఎలక్ట్రానిక్ నేగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ ద్వారా బ్యాంక్ లో లోన్ ఎలా తెలుసుకోవాలి అనే విషయం పై వివరించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త డి ఆదర్శ్ మాట్లాడుతూ గోదాములో నిల్వ చేసిన ధాన్యాన్ని ఆశించే చీడపీడలు వాటి యాజమాన్య అలాగే ఎలుకలు ఎర మందును ఎలా చేసుకోవాలో రైతులకు ప్రాక్టికల్ గా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డి నరేశ్, ఏ కిరణ్, యన్ సుగంధి, డా టీ మాధురి, యస్ఆర్ యఫ్ సుందర్ 50 మంది రైతులు పాల్గొన్నారు.